# టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంను విజయ వంతం చేయండి

**టిఆర్ఎస్ డి పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ రాష్ట్ర విస్తృతస్థాయి, సమావేశం జనవరి మొదటి వారంలో హైదరాబాద్ లో ఉన్నందున పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదు నూరి నర్సింగ్ గారితో కలసి పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ బలోపేతమే దిశగా పార్టీ విధి విధానాలు నచ్చి ఇటీవలే పెద్దపల్లి జిల్లాలో టిఆర్ఎస్ డి పార్టీలో పలువురు నాయకులు కుల సంఘాలు మహిళలు, యువకులు,పెద్ద ఎత్తున పార్టీలోకి రావడం గర్వంగా ఉందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని తీరా అధికారంలోకి రాగానే హామీలను అమలు చేయడం లో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి గానే ఈ ప్రభుత్వం కూడా నిరుద్యోగులను మోసం చేసిందని ఎద్దేవా చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ నాయకత్వం లో రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక ఎంపీటీసీ జడ్పిటిసి కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నదని తెలిపారు. తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఈ ఎన్నికల్లో పోటీచేసే మహిళలకు అధికంగా సీట్లను కేటాయిస్తున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ప్రజా సమస్యలపై తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ నాయకులు గొట్టే రామరాజు, చిలుముల సంతోష్, కుమార్, సంపత్ శివ మహిళ నాయకురాలు పుల్లూరి విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కృషవేణి టాలెంట్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

పటాన్ చెరువు, (శుభోదయం న్యూస్), డిసెంబర్ 24:



పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలో ఉన్న కృషవేణి టాలెంట్ స్కూల్ ప్రాంగణంలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావం మరియు సేవాభావానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థులు ఈ విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు క్రిస్మస్ గీతాలు, నాటికలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి అందరినీ అలరించారు. చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణను క్రిస్మస్ అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా పాఠశాల యాజమాన్యం అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసింది.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ని సందర్శించిన ఈటల రాజేందర్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ప్రతినిధి జి నరహరి(శుభోదయం న్యూస్):




హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ జవహర్ నగర్, రామ్ కి డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్నటువంటి కార్మిక నగర్ లో బి.జె.పి ఎంపీ ఈటెల రాజేందర్ పర్యటించడం జరిగింది. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడే రసాయన వ్యర్థాల దుర్వాసన వల్ల ఇంట్లో ఉండలేని పరిస్థితి, పలు చర్మ వ్యాధులకు గురవుతున్న ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోనట్లు తెలిపారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి కి దేశ న్యాయమూర్తికి పర్యావరణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రికి జి.హెచ్.ఎం.సి ప్రత్యేకంగా దీనిపై ఉత్తరం రాస్తానని హామీ ఇచ్చారు. రాంకీ సంస్థ కోర్టులకు తప్పుడు సమాచారం ఇస్తూ తప్పు త్రోవ పట్టిస్తుందని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రామ్ కి తో కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని తెలిపారు, పరిష్కారం చేయని యెడల మరల ఉద్యమం చేయడానికైన వెనకాడ బోనని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న లక్ష్మీ నగర్ చౌరస్తా లోని చిరు వ్యాపారస్తులు అభివృద్ధిని చూసి సంతోషం

**వ్యక్తం చేస్తున్న చిరు వ్యాపారస్తులు**

రామగుండం మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



50 సంవత్సరాల నుండి చూడని ఎమ్మెల్యేను ఈరోజు అభివ ృద్ధి చేస్తున్న అభివ ృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ కి చూస్తున్నాం.చిరు వ్యాపారస్తులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీనే ఎన్నికల తర్వాత నెరవేస్తున్న ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్.లక్ష్మీనగర్ చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి గోదావరిఖని లక్ష్మీ నగర్ లో రోడ్డు డ్రైనేజ్ విధి దీపాలు లేకుండా పార్కింగ్ స్థలం లేకుండా ఇబ్బందిగా ఉండేది కానీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ రోడ్డు వెడల్పు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంలో ఈరోజు బ్రహ్మాండంగా అభివ ృద్ధి జరుగుతూ ఉంది. జరుగు తున్న అభివ ృద్ధిను చిరు వ్యాపారస్తులం అందరం కూడా స్వాగతం పలుకు తున్నాం ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలుపు తున్నాము.అభివ ృద్ధి జరుగుతూ ఉంటే కొన్ని రోజులే ఇబ్బందులు జరుగుతాయి కావచ్చు చిరు వ్యాపరస్తుల మంచి కోసమే తర్వాత మనమే చాలా సంతోషంగా ఉంటాం. వివిధ పార్టీల నాయకుల మాటలు నమ్మి మనం మోస పోకూడదు ఎమ్మెల్యే చేస్తున్న అభివ ృద్ధి మరో 100 సంవత్సరాలు వరకు ఇబ్బందులు ఉండవు వ్యాపారస్తులు అందరం కూడా జరుగుతున్న అభివృద్ధిని సహకరిస్తున్నాం. ఎమ్మెల్యే కి అండగా ఎల్లకాలం ఉంటాం కనివిని ఎరుగని రీతిలో ఎన్నడు లేని విధంగా జరుగుతా ఉంది అభివృద్ధి అని చిరు వ్యాపారస్తులు అన్నారు.

## లిటిల్ రోజ్ కాన్వెంట్ హైస్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తమ పాఠశాలలో అన్ని మతాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం**

**లిటిల్ రోజ్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ అల్తాఫ్**




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):

ఏసు బోధనలు శాంతికి సహనానికి చిహ్నం అని, లిటిల్ రోజ్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ అల్తాఫ్ అన్నారు. బుధవారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని లిటిల్ రోజ్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మహమ్మద్ అల్తాఫ్ మాట్లాడుతూ... తమ పాఠశాలలో అన్ని మతాల పండుగల సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. చిన్నారులు క్రిస్మస్ తాత వేషధారణలో విద్యార్థులను ఎంతోగానో ఆకర్షించారు. పాఠశాల విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జకియా సుల్తానా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో విజేతలు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి చేతుల మీదుగా బహుమతులు

సంగెం, ఐత కుమార్ రిపోర్టర్(శుభోదయం న్యూస్):




సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కులు , బాధ్యతలు – పరిష్కార మార్గాలు అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలో కస్తూరిబా విద్యార్థిని బి రక్షిత ప్రధమ బహుమతి రెండవ బహుమతి సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెరమండ్ల చరణ్ విజేతలగా నిలిచారు. వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మేడమ్ చేతుల మీదుగా బహుమతులను విజేతలకు బహుమతులు అందజేశారు అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు వస్తువులు కొనేటప్పుడు జాగ్రత్తలు వహించాలనీ , మోసపోకూదని చైతన్యాన్ని కలిగి ఉండాలని ప్రజలను చైతన్య పరచాలనీ వినియోగదారుల సంఘాలను కోరారు విద్యార్థులు చిన్నతనం నుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు పులి రాజశేఖర్ కో ఆర్డినేటర్ గా గైడ్ టీచర్ గా తాటిపాముల రమేశ్ కస్తూర్బా పాఠశాల పిఈటి పద్మ పాల్గొన్నారు

## బీర్కూర్ ఉపసర్పంచ్ పరమేశ్వరరావు కు ఘనసన్మానం

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్కూర్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికైన కులకరి? పరమేశ్వర రావు పంతులు ను మరియు గెలుపొందిన 9మంది వార్డు సభ్యులకు ఎంపీ సురేష్ షట్కర్, ఎమ్మెల్యే పోచారం,ఆగ్రో చైర్మెన్ కాసుల బాలరాజు ఘనంగా సన్మానించారు.

## కందుల బాలమ్మకు ఘనంగా నివాళులర్పించిన సీనియర్ జర్నలిస్టులు

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




మాజీ జెడ్పిటిసి బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యా రాణి అత్తమ్మ కందుల బాలమ్మ గారి లింగాపూర్ గ్రామంలో పెద్దకర్మ కు హాజరై ఘనంగా నివాళులర్పించిన పాత్రి కేయులు సామాజిక తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కనుకుంట్ల రమేష్, శుభోదయం స్టాఫ్ రిపోర్టర్ పురమాల తిరుపతి, హాజరై వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరినారు. వారికి అండగా ఉంటామని తెలియజేసినారు. అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ(శుభోదయం న్యూస్):



జోనల్ ఇన్చార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్నేహలత మాట్లాడుతూ ప్రతి మతం మంచిని బోధిస్తుందని అన్నారు. ఏ గ్రంథమైనా మంచిని పెంపొందించాలని తెలియజేస్తుంది అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు దాన గుణాన్ని కలిగి ఉండాలని,అందరికీ మంచి జరగాలని బోధిస్తుంది. కష్టాలలో ఆదుకునే ప్రతి మనిషి దేవునితో సమానం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విషయాల పట్ల అవగాహన కలిగించటం ఎంతో అవసరం అన్నారు విద్యార్థులకు సంస్క ృతి సంప్రదాయాలను నైతిక విలువలను అలవాటు చేయటం ఎంతో అవసరం అన్నారు. ఏసుక్రీస్తు జననం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దం నరసింహ యాదవ్ జన్మదినం సందర్భంగా "ఉచిత మెగా కంటి వైద్య శిబిరం"

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):

అవసరమైన వారికి కంటి ఆపరేషన్ చేయిస్తారు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము మరింత సమాచారం కోసం ముద్దం టీమ్ సభ్యులను సంప్రదించండి పేద ప్రజల నాయకుడు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అభివ ృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జన్మదిన సందర్భంగా, పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి అద్దాలు మరియు నేత్ర శాస్త్ర చికిత్స శిబిరమును ఏర్పాటు చేస్తున్నామని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, శేఖర్ యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 26వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, మల్లికార్జున నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2లోని సదాశివ పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్ మారేడ్ పల్లి పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు నిర్వహిస్తున్నటువంటి ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కంటి అద్దాలు రాసిన వారికి 31వ తేదీన ఉదయం 8 గంటలకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో అద్దాలను పంపిణీ చేస్తామని తెలిపారు.



మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు, మల్లేష్ యాదవ్ 9000066337. బుర్రి యాదగిరి 994959398 3. శేఖర్ యాదవ్ 9701612299.

